# ఉత్తరాయణం

— భానిగల సుకుందరావు

పట్టాభిరామయ్య మాష్టారు పడక్కుర్చీలో కూర్చొని దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు. అది గతించిపోయిన తన జీవితంగురించో.... లేక పిల్లల భవిష్యత్తుగురించో

"నమస్కారం మాష్టారూ" పోస్ట్‌మేన్ రామయ్య పిలుపుకు ఆలోచనలనుండి బయటపడ్డారు.

"ఏం రామయ్యా బావున్నావా? మనకేమన్నా వున్నయ్యేంటి?"

"అవునండీ." ఉత్తరాల కట్టలోనుండి ఓ ఉత్తరం వెదికి తీస్తూ. "గుంటూరునుండనుకుంటాను. గుంటూరులో ఎవరు వున్నారండీ?" అన్నాడు.

"ఉన్నాడు గుంటూరులోనేగా చదువుతుంది, ఎ.సి కాలేజీలో"

"అలాగా! వస్తానండి" సైకిలెక్కాడు రామయ్య.

"మంచిది"

కళ్ళజోడు తుడిచి పెట్టుకొని, ఉత్తరం చించి చదవటం మొదలు పెట్టాడు.

నా హృదయేశ్వరి పద్మకు....

గుండె ఝల్లుమందొక్కసారి మాష్టారికి. ఉత్తరం తనకొచ్చిందేనా....? అని అడ్రసు తిప్పి చూశాడు. 'బి. పట్టాభిరామయ్య (రిటైర్డ్ టీచర్)'. అడ్రసు కరెక్టుగానే వుంది. ఆ హేండ్ రైటింగ్ కూడా చిన్నారిదే. మరి హృదయేశ్వరి అంటాడేమిటి? ఏమో! కథేమిటో తెల్పుతుందాం' అని చదవటం మొదలు పెట్టాడు.

నా హృదయేశ్వరి పద్మకు,

దేవిగారికెందుకో మా మీద కోపమొచ్చినట్లుంది. నీ దగ్గర నుండి ఉత్తరం వచ్చి ఎన్నాళ్ళు అయిందో తెలుసా? అంత అలక్ష్యమయితే ఈ దాసుడు భరించగలడా? చెప్పు డార్లింగ్! 'దాసుని నేరము దండముతో సరి' అన్నారు. నేనేదైనా తప్పుచేసి వుంటే నువ్వే వచ్చి ఆ చెంపమీద ఒకటి ఈ చెంపమీదొకటి తియ్యటివి రెండిస్తే నేను కాదంటానా? అంతేగాని ఇలా నన్ను హింసించటం నీకు భావ్యంకాదు. నీ ఉత్తరం రాకపోతే నాకు పిచ్చెక్కిపోతుంది. పిచ్చెక్కిందంటే. గుంటూరు ఓవర్ బ్రిడ్జి మీదనుండి దూకి మరీ ఆత్మహత్య చేసుకుంటాను. ఆ తర్వాత నీ ఇష్టం. ఏమిటి? నవ్వుతున్నావా? అదిగో నవ్వుతున్నావు నాకు తెలుసులే!

పళ్ళు పటపట కొరికాడు పట్టాభిరామయ్య మాష్టారు.

పద్మా! నిజంగా నువ్వు నన్ను పిచ్చివాణ్ణి చేసేస్తున్నావ్! మాకు పరీక్షలు దగ్గరికొచ్చాయి. చదువుదామని పుస్తకం తెరిస్తే. ప్రతి పేజీలోనూ నువ్వే దర్శనమిస్తున్నావ్. 'కనులు మూసినా నీవాయె, కనులు తెరిచినా నీవాయె' అని పాడుకోవలసి వస్తోంది. సెలవులకు వచ్చాక ఈ పిచ్చిని నువ్వే కుదర్చాలి. అన్నట్టు మన 'మల్లెచెట్టు' బావుందా?

ఈరోజే నాన్నకు ఉత్తరం రాస్తున్నాను ఓ వంద రూపాయలు పంపమని. వచ్చేటప్పుడు నీకేం ప్రజెంటేషన్ తెమ్మంటావో చెప్పు. మరిక వ్రాయటానికి పెద్ద విశేషాల్లేవు. నువ్వు మాత్రం వెంటనే ఉత్తరం వ్రాయి. అందులో ఓ వంద తియ్యటి ముద్దులు పెట్టి పంపాలి. మర్చిపోవుకదూ!

వుంటాను
నీ
రాజా



గట్టిగా నిట్టూర్చి, ఉత్తరం మడిచి జేబులో పెట్టుకున్నాడు పట్టాభిరామయ్య మాస్టారు.

బెదురు చూపులతో, గది గుమ్మం దాటిన కూర్చొని, భద్రంగా జాకెట్లో పెట్టుకొచ్చిన ఉత్తరం తీసి చదవసాగింది పద్మ

పూజ్యులయిన నాన్నగార్కి.....!

"ఇదేమిటి....? నాన్నగారంటాడు?" బుర్ర గోక్కుంది పద్మావతి. ఉత్తరం క్రిందా మీదా తిప్పి చూసి చదవటం మొదలు పెట్టింది.

పూజ్యులైన నాన్నగార్కి:

రాజు నమస్కరించి వ్రాయుట. ఇచ్చట నేను క్షేమం. అమ్మ, మీ క్షేమమని తలుస్తాను. మా పరీక్షలు దగ్గరకొచ్చినాయి. నేను కష్టపడి చదువుతున్నాను. ఈమధ్య నైట్‌లో టీ పెట్టుకొని మరీ చదువుతున్నాము. నా ఆరోగ్యం గురించి మీరేమి బెంగపడవద్దు. పోతే ఈ నెల హాస్టల్ బిల్లు కొంచెం ఎక్కువైంది. రాత్రి టీ ఖర్చులూ, రికార్డులూ అవీ కొనటానికి కొంచెం డబ్బు అవసరం అవుతుంది. కనుక ఎలాగయినా ఓ వంద రూపాయలు పంపండి. లేకపోతే నేను చాలా ఇబ్బంది పడతాను. మీ ఆరోగ్యం జాగ్రత్త. అమ్మకి నా నమస్కారములు తెలియజేయండి. డబ్బు పంపటం మరిచిపోవద్దు.

ఉంటాను

మీ కుమారుడు

రాజు

ఉత్తరం చదివిన పద్మ నవ్విందో, ఏడ్చిందో ఆ పైవాడికే తెలియాలి.

చట్టబద్ధమయిన హెచ్చరిక: రెండు మూడు ఉత్తరాలు ఒకేసారి రాసేటప్పుడు, వాటి అడ్రసుల విషయంలో జాగ్రత్తపడటం ఆరోగ్యానికి మంచిది. ❋


రుచికి, సువాసనకు మరియు పొదుపుకు
లోటస్ ఫ్రెంచికాఫీ పౌడరును
ఎల్లప్పుడు ఉపయోగించండి




తయారు చేయువారు
లోటస్ ట్రేడింగు కంపెనీ
చిక్కడపల్లి, హైదరాబాదు. 500020



జలుబు వల్ల ఓ మంచి రోజును పాడవనివ్వకండి



జలుబును పోగొట్టుకోవచ్చు

ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, తలభారం, గొంతు నొప్పి, గుండెలో కఫం చేరడం లాంటివన్నీ మీ మంచి రోజుల్ని పాడు చేస్తాయి. అయితే, ఈ లక్షణాలుగల జలుబునుంచి ఉపశమనానికి ఓ మార్గం ఉంది.

జలుబు మందుతో వాటిని ఎదుర్కోండి

ఏ ఇతర జబ్బుకో చికిత్స చేసినట్టు జలుబుకి చికిత్సచేస్తే చాలదు. జలుబు లక్షణాలకు లోనైన అన్ని చోట్లా ఒకే మారుగా పనిచేసే ప్రత్యేకమైన మందే వాడండి.

కోల్డరిన్ కేవలం జలుబు కోసమే

మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అన్ని జలుబు లక్షణాలనుంచి ఉపశమనం కలిగిస్తుంది కోల్డరిన్. దీనిలోని ప్రత్యేకమైన ఔషధ పదార్థాలు జలుబు లక్షణాలుగల అన్నిచోట్లా కలిసికట్టుగా పనిచేస్తాయి. పైగా మీ శరీరంలో నిరోధక శక్తిని పెంచే విటమిన్ సి దీనిలో ఉంది. మీకు జలుబు చేస్తే, దానికి ప్రత్యేకమైన జలుబు మందే వేసుకోవడం ఉత్తమం.



కోల్డరిన్

జలుబు కోసం ప్రత్యేకంగా తయారుచేయబడింది

CASBC-64-232 TL